



పరుగుల కెరటం.. అర్జున కిరీటం..



పారా ఒలింపిక్స్‌లో సాధించిన కాంస్య పతకంతో దీప్తి (ఫైల్)



ప్రతిష్ఠాత్మక కేంద్ర ప్రభుత్వ అవార్డుకు జీవంజి దీప్తి ఎంపిక

- ఈ ఘనత సాధించిన తొలి పారా అథ్లెట్‌గా గుర్తింపు
- అవమానాలు, కష్టాలను ఎదురొడ్డి లక్ష్యం వైపు పరుగెత్తిన సివంగి
- క్రీడావేదికపై రెపరెపలాడిన ఓరుగల్లు పతాక

7

ఆమె అందరి లాంటి అమ్మాయి కాదు. ఎన్నో అవమానాలను దాటిన ధైర్యశాలి. సూటిపోటి మాటలను లెక్కచేయక.. లక్ష్యాన్ని చేరుకునేందుకు నిరంతరం శ్రమించిన సాహసి. పతకాలే లక్ష్యంగా పరిగెత్తిన సివంగి. పేదరికం మాటున పుట్టిపెరిగినా.. కష్టాలు, కన్నీటిని దిగమింగి తల్లిదండ్రులు, గురువులు ఇచ్చిన ప్రోత్సాహంతో ఓరుగల్లు కీర్తిపతాకను రెపరెపలాడించిన పరుగుల కెరటం జీవంజి దీప్తి. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన దీప్తి స్వగ్రామంలోనే పదో తరగతి చదివింది. అక్కడే అథ్లెటిక్స్‌లో రాణించిన ఆమె 2016నుంచి హైదరాబాద్‌లోని ఓ హాస్టల్‌లో ఉంటూ కోచ్, ద్రోణాచార్య అవార్డు గ్రహీత, వరంగల్‌కు చెందిన నాగపురి రమేష్ వద్ద శిక్షణ పొందుతూ జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని రాణించింది. ఈ క్రమంలోనే గతేడాది ఆగస్టు 28 నుంచి సెప్టెంబరు 9 వరకు పారిస్‌లో జరిగిన పారా ఒలింపిక్స్‌లో 400మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకాన్ని ముద్దాడి.. రాష్ట్రం నుంచి పారా ఒలింపిక్స్‌లో పతకం సాధించిన తొలి అథ్లెట్‌గా చరిత్ర సృష్టించింది. అలా ఎన్నో సవాళ్లు, అవమానాలు, పేదరికాన్ని, వైకల్యాన్ని జయించి మరీ ఓరుగల్లు కీర్తి బావుటా ఎగురవేసిన దీప్తిని కేంద్రం ప్రభుత్వం అర్జున అవార్డుకు ఎంపిక చేసింది. దీంతో ఉమ్మడిజిల్లా వాసులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తుండగా... గతంలో ద్రోణాచార్య అవార్డు అందుకున్న గురువు రమేష్‌కు తగిన శిష్యురాలిగా దీప్తి ప్రశంసలందుకుంటోంది.

- వరంగల్ స్పోర్ట్స్, ఆంధ్రజ్యోతి



ఇందిరమ్మ నమూనా ఇంటికి శంకుస్థాపన చేస్తున్న మురళీనాయక్

ఇందిరమ్మ ఇళ్లు అంటేనే నిరుపేదలకు ధైర్యం, భరోసా

- నిర్మాణానికి డబ్బులు అడిగితే సెల్ : 83284 73007కు ఫోన్ చేయండి
- మానుకోట ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్

మహబూబాబాద్ టౌన్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : ఇందిరమ్మ ఇళ్లు అంటేనే.. గృహాలు లేని నిరుపేదలకు ఒక ధైర్యం, భరోసా అని మహబూబాబాద్ జిల్లా ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. మహబూబాబాద్ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ప్రభుత్వం ఇంటి స్థలం ఉండి ఇళ్లు కట్టుకోలేని నిరుపేదలకు కట్టించే ఇందిరమ్మ నమూనా ఇంటికి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులను ఎంపిక చేసి దశల వారీగా ఇళ్లను మంజూరు చేస్తామని తెలిపారు. మొదటగా ఇంటిస్థలం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని, ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునే బీసీలకు రూ.5 లక్షలు, ఎస్సీ, ఎస్టీలకు రూ.6 లక్షలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని చెప్పారు. ఇందిరమ్మ ఇంటి కోసం ఎవరికీ ఒక్క రూపాయి ఇవ్వవద్దని, ఎవరైనా డబ్బులు అడిగితే డయల్ యువర్ ఎమ్మెల్యే సెల్ నెంబరు : 83284 73007కు ఫిర్యాదు చేయాలన్నారు. ఎవరూ అధైర్యపడవద్దని, నిరుపేదలందరికి ఇళ్లు వచ్చే విధంగా కృషి చేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో పురుషోత్తం, వార్డు కౌన్సిలర్లు పోతురాజు రాజు, దండెబోయిన బుజ్జి వెంకన్న, కోడి శ్రీను, అరెందుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అకతాయిల ఆగడాలపై ప్రత్యేక నిఘా


- మహిళల భద్రతకు షీ టీమ్‌లు
- ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్



మహబూబాబాద్ రూరల్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : పాఠశాలలు, కళాశాలల్లో చదివే విద్యార్థినులు, మహిళలకు భద్రత కల్పించేందుకు రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షీటీమ్‌లు అకతాయిల ఆగడాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, అడ్డుకట్ట వేస్తున్నట్లు ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్ గురువారం ఒక ప్రకటనలో అన్నారు. పోలీస్ అధికారుల పర్యవేక్షణలో షీటీమ్ బృందాలు ప్రతిష్ఠాత్మకంగా పనిచేస్తున్నాయని చెప్పారు. రద్దీప్రాంతాలు, బస్టాండ్‌లు, విద్యాసంస్థలు, దేవాలయాల పరిసరప్రాంతాల్లో షీటీమ్ పోలీసులు మఫ్టీలో ఉంటూ అకతాయిలకు చెక్ పెడుతున్నారని పేర్కొన్నారు. మహబూబాబాద్, తొర్రూరు సబ్ డివిజన్ ప్రాంతాల్లో షీటీమ్, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ముఖ్యకూడళ్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. మహిళలకు ఎల్లప్పుడు షీటీమ్‌లు అండగా నిలుస్తాయన్నారు. తమకు వచ్చిన ఫిర్యాదులను స్వీకరిస్తూ అకతాయిలపై కేసులు నమోదుచేస్తున్నట్లు చెప్పారు. అకతాయిలు వెంటపడి వేధించడం, అసభ్యకరంగాప్రవర్తిస్తే డయల్ 100, 112తోపాటు సెల్-7901142009, 8712656935 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఉన్నచోట నుంచి ఫిర్యాదు చేయడానికి qr.tspolice.gov.in వెబ్‌సైట్‌లోకి లాగిన్ అవ్వడం ద్వారా ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు.

కార్మికుల రేట్ల పెంపు జీవోను విడుదల చేయాలి

- ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అజయ్‌సారథిరెడ్డి



హమాలీ కార్మికుల సమ్మెలో మాట్లాడుతున్న అజయ్‌సారథిరెడ్డి

మహబూబాబాద్ టౌన్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : సివిల్ సప్లయీస్ కార్మికుల హమాలీ రేట్ల పెంపు జీవోను ప్రభుత్వం విడుదల చేసి, వారి సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బి.అజయ్‌సారథిరెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సివిల్ సప్లయీస్ గోదాం వద్ద హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని చేపట్టిన సమ్మె గురువారం రెండోరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సివిల్ సప్లయీస్ హమాలీ కార్మికుల రేట్ల ఒప్పందం 2024 అక్టోబరు 4న జరిగిందని, నేటికి ఒప్పంద జీవో అమలు చేయలేదని వాపోయారు. హమాలీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని అజయ్‌సారథిరెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రేషపల్లి నవీన్, వంకాయలపాటి జక్కరయ్య, లక్ష్మీనారాయణ, వెంకన్న, తిరుపతి, రవి, భూమయ్య, లింగయ్య, అజయ్, సాయి, అశోక్, ప్రభాకర్, సరిత, సందీప్, రంజిత్, శోభన్, మహేందర్ పాల్గొన్నారు.

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్)

వివాహమై ఏళ్లు గడిచినా సంతానం కలగని దంపతులు ఎంతో మంది ప్రైవేట్ సంతాన సాఫల్య కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. అమ్మ, నాన్న అని పిలుపించుకోవాలనే తాపత్రాయంతో రూ.లక్షల్లో ఖర్చు చేస్తూ ప్రైవేట్, కార్పొరేట్ ఫర్టిలిటీ సెంటర్ల చుట్టూ తిరుగుతున్నారు. పేద, మధ్య తరగతి వారికి ఇది తలకు మించిన భారంగా మారుతోంది. ఈ నేపథ్యంలో సంతానలేమి సమస్యలను పరిష్కరించేందుకు.. పేద, మధ్యతరగతి వర్గాల వారికి ఫర్టిలిటీ సేవలు అందించేందుకు ప్రభుత్వం నుంచి సరైన ప్రయత్నాలు జరగకపోవడంతో ఆయా వర్గాల వారు ఇబ్బందులు పడుతున్నారు. సర్కారు దవాఖానాల్లో ఈ సౌకర్యాలు లేకపోవటంతో కొందరు తప్పనిపరిస్థితుల్లో ప్రైవేట్ ఫర్టిలిటీ సెంటర్లను ఆశ్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం సంతానలేమి సమస్యతో బాధపడేవారికి ఊరట కలిగించేలా.. పైసా ఖర్చు లేకుండా చికిత్స అందించేందుకు వరంగల్ ఎంజీఎంలో ఇన్ విట్రో ఫెర్టిలిటీ (ఐవీఎఫ్) కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తోంది. ఈ దిశగా ఐదేళ్లుగా జరుగుతున్న ప్రయత్నాలు ఎప్పటికి సఫలమవుతాయనేది చర్చగా మారింది.

- ఐదేళ్లుగా తప్పని ఎదురుచూపులు
- 2017లో జీవో జారీ.. 2023లో నిధుల కేటాయింపు
- నేటికీ ముందుకు పడని అడుగులు
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో 30 నుంచి 40శాతం మందిలో ఫర్టిలిటీ సమస్యలు
- సంతానం కల సాకారం కోసం 'ప్రైవేట్'ను ఆశ్రయిస్తున్న దంపతులు
- వైద్యం కోసం రూ.లక్షలు ఖర్చు
- ఇదే అదనుగా ఆస్పత్రుల యాజమాన్యాల వసూళ్ల దందా
- పేద, మధ్యతరగతి వర్గాలకు మరింత భారం
- పెద్దమొత్తంలో చెల్లించలేక మానసిక, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పేదలు



సాఫల్యమయ్యేదెన్నడో

ఎంజీఎంలో ఐవీఎఫ్ కేంద్ర ఏర్పాటులో తీవ్రజాప్యం

సంతానలేమితో సతమతం

కాలానికి అనుగుణంగా ఆహార అలవాట్లు, మానవుల జీవన విధానం మారుతోంది. దీంతో పాటే సంతాన ఉత్పత్తి సామర్థ్యం తగ్గుతోంది. ఉరుకులపరుగుల జీవితంలో డబ్బు సంపాదనపై ఉన్న ఆశతో రాత్రింబవళ్లు విధులపైనే ఫోకస్ చేస్తున్నవారు ఉన్నారు. దీంతో పాటు ఆహార అలవాట్లు, ఇతరత్రా కారణాలతో సంతాన భాగ్యానికి నోచుకోలేకపోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 26శాతం మంది దంపతులు సంతానలేమితో బాధపడుతున్నట్లుగా ఇటీవల ఓ సర్వే తేల్చింది. అందులో ఉమ్మడి వరంగల్ లాంటి ప్రాంతంలో ఈ సమస్య 30నుంచి 40శాతం వరకు ఉన్నట్టుగా గుర్తించింది. ప్రధానంగా పట్టణ ప్రాంతాల్లోని దంపతులు ఎక్కువగా ఈ సమస్యను ఎదుర్కొంటున్నారని వైద్య నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. పిల్లలు లేకపోతే సమాజంలో తలెత్తుక తిరిగే పరిస్థితి లేదని భావిస్తున్నవారు చాలామంది ఉన్నారు. అలాంటివారు పిల్లల కోసం ప్రైవేట్ సంతాన సాఫల్య కేంద్రాలను సంప్రదిస్తున్నారు. ఇటీవల కాలంలో వరంగల్, హనుమకొండ, కాజీపేట పట్టణాలతో పాటు మహబూబాబాద్, జనగామ లాంటి ద్వితీయ శ్రేణి పట్టణాల్లో కూడా ఈ ఐవీఎఫ్ కేంద్రాలు ఏర్పాటవుతున్నాయి. పిల్లల కోసం వచ్చే దంపతుల ఆకాంక్షలను ఆసరాగా చేసుకుని రూ.1లక్ష నుంచి రూ.ఐదారు లక్షలకు పైగా లాగేస్తున్న సెంటర్లు కూడా ఉన్నాయనే ఆరోపణలున్నాయి. ఈ ఐవీఎఫ్ సెంటర్లపై పర్యవేక్షణ లేకపోవటంతో ఇష్టారాజ్యంగా ఫీజులు లాగుతున్నారనే విమర్శలున్నాయి. అయితే రూ.లక్షల్లో ధారబోసినా సంతానం కలగని వారు కూడా అనేక మంది ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వమే పైసా ఖర్చు లేకుండా సంతాన సాఫల్య కేంద్రాల ద్వారా ఉచితంగా సేవలు అందిచాలనే లక్ష్యంతో అన్ని ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో ఐవీఎఫ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. కానీ ఐదేళ్లైనా వరంగల్ ఎంజీఎంలో సంతాన సాఫల్య కేంద్రానికి మోక్షం లభించకపోవటంతో బాధితులు ఆవేదన చెందుతున్నారు.

ఐదేళ్ల కల.. ఐవీఎఫ్ కేంద్రం..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో చాలామంది దంపతులు సంతానలేమి సమస్యలను ఎదుర్కొంటున్నారు. పెళ్లయి ఏళ్లు గడుస్తున్నా సంతానం లేకపోవటంతో మానసికంగా ఇబ్బందులు పడుతున్నారు. రూ.లక్షల్లో ఖర్చు చేస్తూ సంతాన సాఫల్య కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు. ఈ నేపథ్యంలో గత ప్రభుత్వం హైదరాబాద్ గాంధీ అస్పత్రితో పాటు వరంగల్ ఎంజీఎం అస్పతిలో సంతాన సాఫల్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు 2017లో జీవో నెం.520ని విడుదల చేసింది. రూ.2.50కోట్ల వ్యయంతో ఎంజీఎంలో ఇన్ విట్రో ఫెర్టిలిటీ (ఐవీఎఫ్) కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేసింది. 2018లోనే వరంగల్ సీకేఎం అస్పత్రిలో ఐవీఎఫ్ కేంద్రం ఏర్పాటు ప్రతిపాదనలు చేసింది. ఆ సమయంలో అసెంబ్లీ ఎన్నికలు రావడంతో సంతాన సాఫల్య కేంద్రం ఏర్పాటు కనుమరుగైంది. ఆ తరువాత 2020, 2021లో కరోనా విజృంభించటంతో పాటు నిధుల లేమితో ఐవీఎఫ్ కేంద్రం ఊసేలేకుండా పోయింది. 2023లో మళ్లీ తెరపైకి సర్కారు సంతాన సాఫల్య కేంద్రం వచ్చింది. సీఎంకేం అస్పత్రిలో ఐవీఎఫ్ సెంటర్ ఏర్పాటుకు వైద్యాధికారులు స్థల పరిశీలిన చేశారు. ఐవీఎఫ్‌కు కావాల్సిన అనుకూల పరిస్థితులు లేకపోవడంతో 2023 మార్చి 8వ తేదీన ఎంజీఎం అస్పత్రిలో మాతాశిశు సంరక్షణ కేంద్రం (ఎంసీహెచ్‌సీ) భవనంపై అంతస్తులో 3,500 చదరపు అడుగుల స్థలాన్ని కేటాయించారు. వరంగల్ ఎంజీఎంతో పాటు హైదరాబాద్‌లోని గాంధీ అస్పత్రి, పేట్లబురుజు అస్పత్రుల్లో ఐవీఎఫ్ సెంటర్ల ఏర్పాటుకు ప్రభుత్వం రూ.23,48,418ను విడుదల చేసింది. అందులో వరంగల్ ఎంజీఎంలో ఏర్పాటు చేసే ఐవీఎఫ్ సెంటర్ కోసం రూ.7.83కోట్లను రాష్ట్ర వైద్యఆరోగ్య, మౌలిక సేవల సంస్థ (టీఎస్‌ఎంఎస్‌ఐడీసీ) నుంచి కేటాయించారు. అయితే గాంధీతో పాటు పేట్లబురుజు అస్పత్రిలో ఐవీఎఫ్ సెంటర్లు పూర్తయినా వరంగల్ ఎంజీఎంలో మాత్రం సంతాన సాఫల్య కేంద్రం పనులు అడుగు ముందుకు పడటం లేదు. ఐదేళ్లుగా సంతాన సాఫల్య కేంద్రం

మిగతా 7వ పేజీలో...

టెన్త్ ఫలితాల్లో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలి

- నేటి నుంచి ఎస్సెస్సీ విద్యార్థులకు సన్నాహక పరీక్షలు
- జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి



విద్యార్థుల ప్రత్యేక పరీక్షపేపర్ల వివరాలను వెల్లడిస్తున్న రవీందర్‌రెడ్డి

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : ఎస్సెస్సీ వార్షిక ఫలితాల్లో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని డీఈవో రవీందర్‌రెడ్డి సూచించారు. మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో గురువారం టెస్ట్‌ల నిర్వహణకు తయారు చేసిన పరీక్ష పేపర్ల వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం (నేటి) నుంచి జడ్పీ, ప్రభుత్వ, కేజీబీవీ, మోడల్ స్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు స్పెషల్ రివిజన్ టెస్టులు నిర్వహించనున్నట్లు తెలిపారు. టెస్టులకు సంబంధించి ప్రశ్నాపత్రాలను జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలకు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాల కోసం లిటిల్ టీచర్ కాన్సెప్ట్ అమలు చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని పాఠశాలలకు దాతల సహకారంతో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించనట్లు పేర్కొన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృషి కేంద్రీకరించి, అందరూ ఉత్తీర్ణత సాధించే విధంగా సంసిద్ధులను చేస్తున్నామన్నారు. ప్రతీరోజు ఉదయం, సాయంత్రం వేళల్లో నిర్వహిస్తున్న స్టడీ అవర్స్‌లో విద్యార్థులు పాల్గొనే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీ రాజేశ్వర్, డీఎస్‌వో అప్పారావు, సెక్టోరియల్ అధికారులు ఆజాద్ చంద్రశేఖర్, విజయకుమారి, సంతోష్ పాల్గొన్నారు.

కుక్కల దాడిలో కోళ్లు మృతి



కుక్కల దాడిలో మృత్యువాత పడిన నాటుకోళ్లు

బయ్యారం, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : కుక్కల దాడిలో నాటుకోళ్లు మృతి చెందిన ఘటన జగ్గతండా పరిధిలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం. జగ్గుతండా గ్రామానికి చెందిన సోమిరెడ్డి రెండేళ్లుగా నాటు కోళ్ల ఫాంను నడిపిస్తున్నాడు. దాదాపు 300 నుంచి 400 కోళ్లను పెంచుతున్నాడు. ఈ క్రమంలోనే గురువారం కోళ్లకు మందులు తీసుకరావడానికి యజమాని బయటకు వెళ్లిన క్రమంలో ఫాంలోకి జొరబడ్డ వీధి కుక్కలు వీరంగం చేసి కోళ్లపై దాడి చేశాయి. ఈ దాడిలో సుమారు 60 కోళ్లు మృత్యువాత పడగా, దాదాపు రూ. 40వేలు నష్టం వాటిల్లినట్లు సమాచారం. కాగా, నాటు కోళ్లు కొనుగోలు చేసేందుకు ఇరువురు వ్యక్తులు ఫాం వద్దకు రాగా అప్పటికే కుక్కలు ఇనుప జాలీని తెంపుకొని లోపలకు జొరబడి కోళ్లపై దాడి పాల్పడుతున్నట్లు తెలిసింది. ఈ విషయం గమనించిన ఇరువురు వ్యక్తులు ఫాం యజమాని సమాచారం ఇవ్వగా సోమిరెడ్డి వచ్చి చూసే సరికి దాదాపు 60 కోళ్లు మృత్యువాత పడ్డట్లు తెలిసింది.



కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రారంభిస్తున్న మదార్‌గౌడ్

విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలి

- జిల్లా ఇంటర్ విద్యాధికారి మదార్‌గౌడ్

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : ఇంటర్ వార్షిక పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి మదార్‌గౌడ్ సూచించారు. అలాగే ఉత్తీర్ణత శాతం పెంచేందుకు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం దోహదపడుతుందని తెలిపారు. మహబూబాబాద్‌లోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో గురువారం అధ్యాపకులు, దాతల సహకారంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థులకు మార్చి 5 నుంచి వార్షిక పరీక్షలు ప్రారంభమవుతాయని, వారికి కళాశాలలో స్టడీ అవర్స్ నిర్వహించి మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. 45 రోజుల పాటు కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించనున్నట్లు పేర్కొన్నారు. కళాశాలకు వివిధ గ్రామాల నుంచి ఉదయం 9.30 గంటల వరకు విద్యార్థులు వస్తున్నారని తెలిపారు. సాయంత్రం వరకు ఆకలితో ఉంటారని, అందుకని కళాశాల అధ్యాపకులు, దాతల సహకారంతో భోజనం అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ గణేష్, అధ్యాపకులు నయీమ్‌భాష, షాహిద్, హసీనాబేగం, సుశీల, అండాలు, నాగిరెడ్డి, అప్పారావు, సురేందర్, బాలరాజు, ఆయేషా, సారయ్య, హేలు, రమేష్, వెంకటయ్య, సమీ, సుగుణ, నిర్మల పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి

- చైర్మన్ ఇస్లావత్ సుధాకర్

8



సీఎంకు తిరుపతి ప్రసాదం అందిస్తున్న ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్

సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన విప్

మరిపెడ, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ గురువారం సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల కుటుంబంతో కలిసి తిరుపతి వెంకటేశ్వరస్వామిని దర్శించుకుని వచ్చిన రాంచంద్రునాయక్.. గురువారం సీఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని కలిసి ప్రసాదం అందజేశారు. ఎమ్మెల్యే వెంట ఆయన సతీమణి ప్రమీల, కుమారులున్నారు.

కలెక్టర్ విజ్ఞప్తికి విశేష స్పందన

ఆయనకు కానుకలుగా పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు



కలెక్టర్ రాహుల్‌శర్మకు నోట్ బుక్స్ అందిస్తున్న అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

భూపాలపల్లి కలెక్టరేట్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): కలెక్టర్ రాహుల్ శర్మకు విజ్ఞప్తికి విశేష స్పందన లభించింది. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు బొకేలు, శాలువాలతో కాకుండా పుస్తకాలు, నోట్‌బుక్కులు, పెన్నులు, పెన్సిళ్లతో అధికారులు, పలువురు ప్రముఖులు కలెక్టరేట్‌లో గురువారం బారులు తీరారు. కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి వాటిని కానుకలుగా ఆయనకు అందజేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చే వారు తనకు బొకేలు, శాలువలు తేవద్దని, పుస్తకాలు, నోట్‌బుక్కులు, పెన్నులు, పెన్సిళ్లతో రావాలని కలెక్టర్ రెండు రోజుల క్రితం ప్రకటించారు. తనకు ఇచ్చే ఆ కానుకలు పేద విద్యార్థులకు పంపిణీ చేసేందుకు ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. దీంతో స్పందించిన పలువురు అధికారులు, ఇతరులు కలెక్టర్ కోరిక మేరకు ఆయనకు పుస్తకాలు, నోట్‌బుక్కులు, పెన్నులు, పెన్సిళ్లు, పరీక్షా ప్యాడ్‌లు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

జాతీయ వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థినుల ప్రతిభ



జాతీయ స్థాయిలో అవార్డు అందుకున్న విద్యార్థినులు

ఏటూరునాగారం, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం రామన్నగూడెం జడ్పీహెచ్ఎస్ విద్యార్థినులు జాతీయ స్థాయిలో ప్రతిభను చాటారు. హర్యానాలో డిసెంబరు 25 నుంచి 31 వరకు జరిగిన జాతీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనలో విదార్థినులు గార రక్షిత, గార మైథిలీ అనే పదో తరగతి విద్యార్థినులు ప్రతిభను చాటి అవార్డును అందుకున్నారని ఎంఈవో మల్లయ్య తెలిపారు. ఇంటెలిజెంట్ ఆల్కహాల్ డిటెక్షన్ వెహికల్ అలర్ట్ సిస్టం ఫర్ డ్రైవర్స్ డివైస్‌ను ఈ విద్యార్థినులు ప్రదర్శించారని పేర్కొన్నారు.

చెట్టును ఢీకొన్న కారు

▸ యువకుడి మృతి ▸ మరో నలుగురికి గాయాలు

కొడకండ్ల జనవరి 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రేగులతండా పరిధిలో బుధవారం అర్ధరాత్రి కారు అదుపు తప్పి రోడ్డు పక్కన చెట్టుకు ఢీకొట్టడంతో యువకుడు అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. ఎస్సై రాజు కథనం ప్రకారం బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత టాటా ఆల్ట్రోజ్ కారులో మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం కోమటిరెడ్డితండాకు చెందిన బానోత్ సుమన్, దరావత్ దేవరాజు, ప్రశాంత్, మూడ్యా వినోద్, భూక్యా వినోద్‌లు పాలకుర్తి వైపు వెళ్తున్నారు. కారు అదుపుతప్పి రోడ్డుపక్కన చెట్టుకు బలంగా ఢీకొనగా బానోత్ సుమన్ (31)అక్కడికక్కడే మృతి చెందాడు. మిగతావారికి తీవ్ర గాయాలయ్యాయి. ధరావత్ ప్రశాంత్ డ్రైవింగ్ చేశాడు. 108 వాహనంలో వారిని ఆస్పత్రికి తరలించారు. గురువారం సాయంత్రం మృతుడి తండ్రి దేవోజి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. సుమన్‌కు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

సీఆర్టీల సర్వీసులు క్రమబద్ధీకరించాలి

టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జయబాబు

ఏటూరునాగారం, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): ఐటీడీఏ పరిధిలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు రెసిడెన్షియల్ ఉపాధ్యాయుల సర్వీసులను క్రమబద్ధీకరించి, పూర్తిస్థాయి ఉద్యోగులుగా గుర్తించాలని టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కల్లూరి జయబాబా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఆర్టీలు 11 రోజులుగా సమ్మె చేస్తున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన శిబిరంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. సమ్మె శిబిరాన్ని జయబాబు గురువారం సందర్శించి సీఆర్టీలకు సంఘీభావం తెలిపారు. 20 ఏళ్లుగా పని చేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులను పూర్తిస్థాయి ఉద్యోగులుగా మార్చాలని, సుప్రీం కోర్టు నిర్ణయం మేరకు 61 సంవత్సరాల వయసు వరకు పనిచేసే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి నెల మొదటి తేదీనే వేతనం చెల్లించాలని, గతంలో పనిచేసిన రోజులకు ప్రత్యేక సెలవులు మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కొండ రామయ్య, ప్రధాన కార్యదర్శి ధర్మసూత్ రాజుతో పాటు సుమారు 40 మంది సీఆర్టీలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జయబాబు

టీజీఆర్ఎస్ఏ జిల్లా కమిటీ ఎన్నిక



మహబూబాబాద్ కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న టీజీఆర్ఎస్ఏ బాధ్యులు

మహబూబాబాద్ టౌన్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ (టీజీఆర్ఎస్ఏ) నూతన కమిటీని ఎన్నుకున్నారు. మహబూబాబాద్‌లో గురువారం సంఘ సభ్యులంతా సమావేశమై జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా భూక్య శ్రీరామ్, ప్రధాన కార్యదర్శిగా వాంకుడోతు రాజు, అసోసియేట్ అధ్యక్షుడిగా కోమల, సహాయ కార్యదర్శులుగా జర్పుల వీరన్న, శరత్‌చంద్ర, ఉపాధ్యక్షులుగా నర్సయ్య, సీహెచ్.సునీల్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా భూక్య నంద, ఎర్రయ్య, ఈసీ మెంబర్‌గా జర్పుల బద్య ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన వారు మహబూబాబాద్‌లో కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్‌ను గురువారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం కలెక్టర్‌కు పుష్ప గుచ్ఛం అందించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కమిటీ తరఫున నిరుపేద విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా స్వెటర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ట్రెసా రూ.20వేల సాయం

మహబూబాబాద్ జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి సీఎం కప్ క్రీడలకు ప్రాతినిధ్యం వహించే క్రీడాకారులకు షూస్, ఇతర వస్తువుల కోసం ట్రెసా యూనియన్ జిల్లా కమిటీ తరఫున రూ.20 వేలు అందించారు. సదరు నగదును జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో పవన్‌కుమార్, తహసీల్దార్ భగవాన్‌రెడ్డి, ట్రెసా జనరల్ సెక్రటరీ ఫెరోజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆదమరిస్తే అంతే..

తొర్రూరులో డ్రెయినేజీలు అస్తవ్యస్తం

తొర్రూరు, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని బస్టాండ్ ఇన్‌గేట్ వద్ద డ్రైనేజీ కాలువకు పై కప్పు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతాయని పట్టణ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. తొర్రూరు మునిసిపాలిటీ అభివృద్ధి పనుల్లో భాగంగా నెల రోజులుగా పట్టణంలో డ్రైనేజీల నిర్మాణం కొనసాగుతోంది. బస్టాండ్ ఇన్‌గేట్ వద్ద, చింతలపల్లి రోడ్డు, అన్నారం రోడ్డు ఎదురుగా, మోడల్ మార్కెట్ వద్ద మ్యాన్‌హోల్స్ ఉండడంతో ప్రమాదాలు జరగనున్నాయి. సంబంధిత మునిసిపల్ అధికారులు, సిబ్బందికి తెలిపినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్టాండ్ ఇన్‌గేట్ వద్ద ఉన్న మ్యాన్‌హోల్ మరింత ప్రమాదకరంగా ఉంది. ఎదురెదురుగా భారీ వాహనాలు వస్తే దానిలో పడిపోయే ప్రమాదం ఉందని, సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి మ్యాన్‌హోల్స్ వద్ద సూచికల ఏర్పాటు, వాటిని పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు.



బస్టాండ్ ఇన్ గేట్ వద్ద రెయిలింగ్ లేకుండా ఉన్న మోరీ

జిల్లాలో సొసైటీల పునర్ విభజన

జిల్లా సహకార అధికారి ఎన్ వెంకటేశ్వర్లు



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

మహబూబాబాద్ అగ్రికల్చర్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో రైతుల సౌకర్యార్థం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను పునర్విభజన చేయడం జరుగుతుందని జిల్లా సహకార అధికారి ఎన్.వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని 19 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్లతో సొసైటీల పునర్ విభజనపై అధికారుల సమక్షంలో అభిప్రాయ సేకరణ చేశారు. ఈ సందర్భంగా చుట్టూ 10 కిలోమీటర్ల పరిధిలోని గ్రామాలను తీసుకుని ఒక పీఏసీఎస్‌గా చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో ప్రస్తుతం ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను ఎక్కువగా చేసేందుకు నిర్ణయం తీసుకోవాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రావడంతో జిల్లా కేంద్రంలో జిల్లా సహకార అధికారి ఆధ్వర్యంలో అభిప్రాయ సేకరణ చేస్తున్నారు. గూడూరు, గార్ల, పొగుళ్లపల్లి, నర్సింహులపేట, మరిపెడ, తొర్రూరు ప్రాథమిక సహకార సంఘాలలో 2 నుంచి 3 సహకార సంఘాలను పెంచడానికి ఆయా సంఘాల చైర్మన్లు అవకాశం ఉందని అధికారులకు సూచించారు. దాంతో సహకార సంఘాలు మరికొన్ని పెరగనున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మల, జిల్లా అధికారులు జినుగు మరియన్న, కిరణ్‌కుమార్‌తో పాటు వరంగల్ డీసీసీ బ్యాంక్ ఏజీఎం కృష్ణమోహన్, ఆయా సొసైటీల చైర్మన్‌లు చల్లా లింగారెడ్డి, కాకిరాల హరిప్రసాద్, సహకార సంఘాల చైర్మన్లు పాల్గొన్నారు.

హమాలీల డిమాండ్లను పరిష్కరించాలి

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి

మరిపెడ, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : సివిల్ సప్లయి హమాలీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సత్వరం పరిష్కరించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మరిపెడ సివిల్ సప్లయి గోదాం దగ్గర అక్కడి హమాలీ కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమ్మె చేపట్టగా ఆయన మద్దతు ప్రకటించి మాట్లాడారు. ప్రతీ రెండేళ్లకొక్కసారి హమాలీ వేతన సవరణ చేయాల్సి ఉండగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మూడేళ్లుకావస్తున్న వారి సంక్షేమం గురించి పట్టించుకోవట్లేదన్నారు. సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అబ్దుల్ రషీద్, రమేష్, నారాయణ, యాకన్న, అంజి, వెంకన్న, కార్తీక్, వెంకటేష్, హన్మంత్, వీరన్న, మధు తదితరులు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న నల్లు సుధాకర్‌రెడ్డి

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

పెద్దవంగర, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఉప్పరగూడెం గ్రామానికి చెందిన కారోబార్ బైన రవికుమార్ (36) ఇటీవల అనారోగ్యంతో బాధడుతూ మృతి చెందగా, గురువారం మండలం కారోబార్లు మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మృతుడి కుటుంబానికి రూ.17వేల ఆర్థిక సాయం అందజేశారు. ప్రభుత్వం మృతుడి కుటుంబ సభ్యులను ఆదుకోవాలన్నారు. ప్రభుత్వం వెంటనే రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియాను ప్రకటించాలని డిమాండ్ చేశారు. పరామర్శలో రామస్వామి, పరశురాములు, శ్రీకాంత్, మధుకర్, కల్యాణ్, పాషా, సతీష్, లక్ష్మణ్, ఎల్లమ్మ, ఉప్పలయ్య తదితరులు ఉన్నారు.

ట్రాక్టర్ ద్విచక్రవాహనం ఢీ

ఒకరు మృతి



మృతి చెందిన యాసాని లచ్చయ్య

పెద్దవంగర, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : అతివేగంతో ట్రాక్టర్ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టడంతో ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలోని బావోజీతండా శివారులో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. గురువారం ఎస్సై క్రాంతికిరణ్ తెలిపిన వివరాల ప్రకారం... దంతాలపెల్లి మండలం నిదానపురం గ్రామానికి చెందిన యాసాని లచ్చయ్య (38) పేయింటర్ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. నూతన సంవత్సరం సందర్భంగా తన భార్య యాసాని సునీత, కుమార్తె హేమశ్రీ తల్లిగారి ఇంటి వద్ద (పెద్దవంగర మండలం చిన్నవంగర గ్రామంలో) ఉన్నారు.

భార్య, కుమార్తెను కలిసి యాసాని లచ్చయ్య తన స్వగ్రామమైన నిదానపురానికి ద్విచక్రవాహనంపై బుధవారం రాత్రి వెళ్తున్న క్రమంలో బావాజీతండా వద్ద చిట్యాల నుంచి బావోజీతండాకు వస్తున్న ట్రాక్టర్ అజాగ్రత్తగా, అతివేగంతో ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడంతో యాసాని లచ్చయ్యకు తీవ్రగాయాలు అయ్యాయి. స్థానికులు చికిత్స నిమిత్తం తొర్రూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అప్పటికి మృతి చెందాడు. మృతుడి తండ్రి యాసాని పరశురాములు ఫిర్యాదు మేరకు ట్రాక్టర్ డ్రైవర్ జాటోతు వెంకటేష్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. శవ పంచనామా నిమిత్తం ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

మునిసిపల్ కార్మికుల బకాయిలు చెల్లించాలి

తొర్రూరు, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : మునిసిపాలిటీల్లో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని టీయూసీఐ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. గురువారం తొర్రూరు మునిసిపాలిటీలో చైర్మన్ రాంచంద్రయ్యకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు నెలలుగా మునిసిపల్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బకాయిలు, ఈఎస్ఐ, పీఎఫ్ డబ్బులు కార్మికుల వేతనాల్లో కట్ చేస్తున్నా ఖాతాల్లో జమ కావడం లేదని, భవిష్యత్‌లో కార్మికులకు ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. 1వ తేదీన కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పట్టణ పరిధి విస్తరిస్తున్న నేపథ్యంలో అదనపు సిబ్బందిని నియమించాలని, పని భారం తగ్గించాలన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే కార్మికులు విధులు బహిష్కరిస్తామని హెచ్చరించారు. అనంతరం సివిల్ సప్లయి కార్మికులకు ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని చేస్తున్న దీక్షకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుల్లయ్య, ప్రసాద్, మునిసిపల్ కార్మికులు వెంకన్న, నర్సమ్మ, కొమురయ్య, తదితరులు ఉన్నారు.



చైర్మన్ రాంచంద్రయ్యకు వినతిపత్రం అందిస్తున్న మునిసిపల్ కార్మికులు

హెల్త్ సబ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి

మరిపెడ, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నీలికుర్తిలో హెల్త్ సబ్ సెంటర్ లేక ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని ఆ ఊరి యువకుడు సాయిచరణ్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిసి విన్నవించారు. బుధవారం రాత్రి సాయిచరణ్ తీన్మార్ మల్లన్నను హైదరాబాద్‌లోని క్యూ న్యూస్ ఆఫీస్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదలయ్యేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సాయిచరణ్ తీన్మార్ మల్లన్నను కోరారు.

డీడీగా బాధ్యతలు స్వీకరించిన దేశీరాంనాయక్



దేశీరాంనాయక్

నెహ్రూ సెంటర్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : జిల్లా గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ (డీడీ)గా గుగులోత్ దేశీరాంనాయక్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. మహబూబాబాద్ జిల్లా డీడీగా విధులు నిర్వహించిన మాలోత్ సైదానాయక్ హైదరాబాద్ సీటీడబ్ల్యూకు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో ములుగు ఏటీడీవోగా పనిచేస్తున్న దేశీరాంనాయక్‌ను నియమిస్తూ ఇటీవల గిరిజన సంక్షేమ శాఖ రాష్ట్ర కమిషనర్ శరత్ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. దేశీరాంనాయక్ జిల్లా కలెక్టరేట్‌లోని ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయంలో డీడీగా బాధ్యతలు చేపట్టారు. డీడీగా బాధ్యతలు చేపట్టిన దేశీరాంనాయక్‌కు పలు గిరిజన సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు.

సింగరేణిలో ఆరు నెలల పాటు బదిలీలు నిలిపివేత

కాకతీయఖని, జనవరి 2(ఆంధ్రజ్యోతి): సింగరేణి వ్యాప్తంగా ఆరునెలల పాటు నూతన బదిలీలు నిలిపివేయాలని డైరెక్టర్(పా) వెంకటేశ్వర్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

ఈ మేరకు భూపాలపల్లి ఏరియా అధికార ప్రతినిధి మారుతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బదిలీల కారణంగా బొగ్గు ఉత్పత్తిపై ప్రభావం పడుతుందనే నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. జనవరి 1 నుంచి మే 31 వరకు అంతర్గత బదిలీలతో పాటు మ్యూచువల్ బదిలీలు, డిప్యూటేషన్‌ను నిలిపివేయాలని ఆదేశాలు జారీ అయ్యాయని తెలిపారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



పీఆర్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఆ సంఘం నేతలు

మరిపెడ, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : పీఆర్టీయూ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆ సంఘం మరిపెడ మండల అధ్యక్షుడు కీసర రమేశ్‌రెడ్డి సంఘ బాధ్యులతో కలిసి గురువారం మరిపెడ హైస్కూల్లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు మహేశ్ గౌడ్, అర్జున్, రాంమోహన్, లింగన్న, సునీల్, యాకయ్య, ప్రసాద్, సరోజ, కరుణాకర్, వెంకన్న, వెంకటయ్య, యాదగిరి, రవి, రజిత, జహెదాబేగం, నామా, శ్రీశైలం, మంగీలాల్, శౌరి, భీమా పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

తొర్రూరు, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం వద్ద ఉన్న పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని టీపీటీఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు కొండం జనార్దన్, కొలుపుల శ్రీనివాస్ అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సంబంధించిన మెడికల్ రీయింబర్స్‌మెంట్, ఏరియర్స్, ఇతర బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేజీబీవీలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి వెంటనే విధుల్లోకి తీసుకోవాలన్నారు. అనంతరం సంఘం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు ఐలయ్య, నూరం ఉపేందర్ రెడ్డి, అనంత రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, జ్యోతి, సబియా భాను, అశోక్, లక్ష్మి నారాయణ, సుధాకర్, హేమలత, రాణి, సునీత, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న టీపీటీఎఫ్ నాయకులు

వరంగల్ మార్కెట్ ధరలు (రూ. వేలల్లో)

పంట	క్వింటా గరిష్ఠం	క్వింటా కనిష్ఠం
మక్కలు (బిల్టీ రకం)	2565	2345
పల్లికాయ (సూక)	7200	5600
పల్లికాయ (పచ్చిది)	4680	4500
కందులు	-	-
పెసళ్లు	7500	4000
పత్తి	6970	5800
కొత్తపత్తి	-	-
పసుపు (కాడి)	11329	10235
తేజ ఏసీ	15400	14000
తేజ మిర్చి	15000	9000
తేజ మిర్చి (కొత్తది)	15500	12000
వండర్‌హాట్ ఏసీ	14000	13000
యూఎస్341ఏసీ	15500	14500
దేశీ ఏసీ	-	-
సింగిల్‌పట్టి ఏసీ	-	-
తాలు మిర్చి	6500	3000

- వరంగల్ వ్యవసాయం

లా టైమ్స్ బుక్‌లో శివునిపల్లి

» సర్పంచ్ పదవి విషయంలో హైకోర్టు తీర్పు » మాజీ సర్పంచ్ విష్ణు కేసుకు దక్కిన చోటు



శివునిపల్లి జీపీ కార్యాలయం

స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): హైకోర్టు ధర్మాసనం వెలువరించే చారిత్రాత్మక తీర్పులను నమోదు చేసే ఆంధ్ర లా టైమ్స్ బుక్‌లో శివునిపల్లికి చోటు దక్కింది. స్టేషన్‌ఘన్‌పూర్ జంట పట్టణమైన శివునిపల్లి గ్రామ పంచాయతీపై ఏడాది క్రితం వెలువరించిన తీర్పును ఆ బుక్‌లో చేర్చడం గమనార్హం. సుప్రీంకోర్టు పరిధిలో 2023లో ఆన్‌లైన్‌లో నమోదైన కేసుల్లో శివునిపల్లి జీపీ తీర్పును, 2023 ఆఫ్ సుప్రీంకోర్టు కేసులు టీఎస్ 4,243 నెంబర్‌తో వెబ్‌సైట్‌లో నమోదు చేశారు. ఒక గ్రామానికి చెందిన కేసు తీర్పు వివరాలు సుప్రీంకోర్టు ధర్మాసనం వైబ్ సైట్‌లో చోటు లభించడం చారిత్రాత్మకమైన విషయంగా చెబుతున్నారు.

హైకోర్టును ఆశ్రయించిన విష్ణు

పంచాయతీరాజ్ చట్టం 2018, 38 (3) క్లాజ్ ప్రకారం సర్పంచ్, ఉప సర్పంచ్‌లు, జీపీలకు ఎంపిక కానట్లైతే 15 రోజుల వ్యవధిలోనే నియమించాల్సి ఉంటుందనే నిబంధనతో వార్డు సభ్యుడిగా గెలిచిన విష్ణు తనకు ఇన్‌చార్జ్ సర్పంచ్‌గా బాధ్యతలు అప్పగించాలని హైకోర్టులో రిట్ పిటీషన్ 5,455ను దాఖలు చేశారు. 2023లో జనవరి 11న తాత్కాలిక సర్పంచ్‌గా బాధ్యతలు ఇవ్వాలని డీపీవోను ఆదేశించింది. డీపీవో సెక్షన్ 2(14), 136 (3) (ఇద్దరు లేదా ముగ్గురు వార్డు సభ్యులు ఉంటేనే ఇవ్వాలనే నిబంధన)ను చూపుతూ రిజెక్ట్ చేశారు. విష్ణు మరోమారు హైకోర్టులో గతేడాది ఫిబ్రవరిలో రిట్ పిటిషన్ 8,973ను దాఖలు చేశారు. దీంతో కోర్టు విష్ణుకు తాత్కాలిక సర్పంచ్‌గా బాధ్యతలు అప్పగించాలని ఏప్రిల్‌లో కలెక్టర్‌కు ఆదేశాలు జారీచేయగా 2(14),136 (3) సెక్షన్లను చూపుతూ కలెక్టర్ తిరస్కరించారు.

ఈ క్రమంలో విష్ణు మేలో మరోమారు హైకోర్టును ఆశ్రయించి మరో రిట్ పిటిషన్ 14,667 వేశారు. హైకోర్టు జడ్జి విజయసేనా రెడ్డి ఆధ్వర్యంలోని ధర్మాసనం ఏకైక వార్డు సభ్యుడిగా ఎన్నికైన విష్ణుకు తాత్కాలిక సర్పంచ్‌గా బాధ్యతలు అప్పగించాలంటూ అక్టోబరు 20న తీర్పును వెలువరించి, అధికారులకు పలు ఆదేశాలు ఇచ్చింది. రాజ్యాంగం ప్రకారం జీపీలకు ఎన్నికల నిర్వహించడంలో జాప్యం చేయొద్దనే నిబంధనలను పట్టించుకోకుండా ఎన్నికలను జాప్యం చేయడం సరికాదని, జీపీ నుంచి గెలుపొందిన సభ్యులకు కనీస బాధ్యతలు అప్పగించాలని, గ్రామ స్వరాజ్యంతోనే స్థాని క సంస్థలు బలోపేతం అవుతాయని, పంచాయ తీరాజ్ చట్టాన్ని నిర్వీర్యం చేయాలని చూడడం సరికాదని కలెక్టర్‌కు ఉత్తర్వులు జారీ చేస్తూ సంచలన తీర్పును వెలువ రించింది. హైకోర్టు తీర్పును అనుసరించి విష్ణును తాత్కాలిక సర్పంచ్‌గా నియమించాలని అప్పటి కలెక్టర్ గతేడాది నవంబరు 18న డీపీవోకు ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో డిసెంబరు 8న డీపీవో విష్ణుకు తాత్కాలిక సర్పంచ్‌గా బాధ్యతలు అప్పగించాలని ఎంపీడీవోకు ఉత్తర్వులిచ్చారు. ఆ తర్వాత విష్ణు డిసెంబరు 13న తాత్కాలిక సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించారు. అయితే ఈ వివాదానికి సంబంధించి హైకోర్టు ఇచ్చిన తీర్పు వివరాలను ఆంధ్ర లా టైమ్స్ బుక్‌లో పొందుపరిచారు. 2024 (2) ఎఎల్‌టీ 686 (టీఎస్), దీ హైకోర్టు ఫర్ దీ స్టేట్ ఆఫ్ తెలంగాణ బూర్ల విష్ణు వర్సెస్ ప్రిన్సిపల్ సెక్రటరీ, పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్ డిపార్టుమెంట్ అం డ్ అదర్స్' అంటూ.. ఆ బుక్‌లో నమోదు చేశారు.

లా బుక్‌లో చోటు దక్కడం అదృష్టం




తన కేసు విషయంలో ఇచ్చిన హైకోర్టు తీర్పు వివరాలను ఆంధ్ర లా టైమ్స్ బుక్‌లో, సుప్రీంకోర్టు కేసులు 2023 ఆన్‌లైన్‌లో నమోదు కావడం అదృష్టంగా భావిస్తున్నా. హైకోర్టు ధర్మాసనం తన కేసులో ఇచ్చిన ఈ తీర్పు చరిత్రలో నిలిచింది. కోర్టు తీర్పు తర్వాత సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన తనకు తక్కువ సమయంలోనే అనేక అభివృద్ధి పనులు చేసే అవకాశం కల్పించిన గ్రామస్థులకు రుణపడి ఉంటా.

బూర్ల విష్ణు, శివునిపల్లి మాజీ సర్పంచ్



ఆంధ్ర లా టైమ్స్ బుక్ (హైకోర్టు ధర్మాసనం బుక్)



82. Interim orders granted earlier if any, stand vacated.

83. Miscellaneous petitions pending if any, stand closed.

2024 (2) ALT 686 (TS)

IN THE HIGH COURT FOR THE STATE OF TELANGANA AT HYDERABAD

B. VIJAYSEN REDDY, J.

Writ Petition No.14667 of 2023 – Decided on 20-10-2023.

Burla Vishnu

v.

State of Telangana rep. by its Principal Secretary, Panchayatraj and Rural Development Department, Hyderabad and others

TELANGANA PANCHAYAT RAJ ACT, 2018, Section 38(3) — Temporary Sarpanch — For whatever reasons, elections were not conducted to the post of Sarpanch and 13 ward members — Respondent authorities have not taken steps to conduct elections — The post of Sarpanch and Upa-Sarpanch continued to be vacant — The object of insertion of Part IX of the Constitution [Articles 243 to 243(o)] was to decentralise democratic set ups at the grassroot levels and ... post of Sarpanch and 13 ward members, the respondents failed to discharge the Constitutional mandate and they cannot take advantage of their own wrong – Hence, the impugned order is arbitrary and against the spirit of Part-IX of the Constitution of India.

CASES REFERRED:

1. S. Syeda v. Collector (Panchayat Wing), Guntur: 2004 (6) ALT 1 (DB). (Para 5)
2. Ambadi Anji Yadav v. State Election Commission, Hyderabad: 2023 (3) ALT 584 (DB) (TS) = 2023 (1) ALT (Rev.) 252 (DB). (Para 5)

Mr. Lokinev Preetham Reddy, Counsel for the Petitioner.

G.P. for Panchayat Raj Rural Development for Respondent Nos. 1 to 5.

Mr. P. Kishore Rao, SC for Grama Panchayat for Respondent No.6.

ORDER

An interesting point, which arises for consideration in this writ petition, is whether the petitioner, who is the sole Ward Member of Sivunipally Gram Panchayat, Station Ghanpur Mandal, Jangaon District, can be appointed as temporary Sarpanch in terms of Section 38(3) of the Telangana Panchayat Raj Act, 2018 (for short 'the Act').

2. Sivunipally Gram Panchayat comprises of 14 wards. Election notification was issued on 12.01.2019 for conducting elections of

పుస్తకంలో శివునిపల్లి జీపీ తీర్పు వివరాలు

కేసు, కోర్టు తీర్పు తదితర వివరాలివీ

శివునిపల్లి గ్రామ పంచాయతీకి 2013లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో భాగంగా 2011జనాభా లెక్కలను అనుసరించి రోస్టర్ విధానంలో సర్పంచ్ స్థానం ఎస్టీ మహిళకు రిజర్వు అయింది. దాంతో ఎస్టీ మహిళ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. రాష్ట్రం సాకారమైన తర్వాత 2018లో అప్పటి ప్రభుత్వం నూతన పంచాయతీ రాజ్ చట్టాన్ని తీసుకొచ్చి, 2019లో జీపీ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీచేశారు. కొత్త చట్టం ప్రకారం శివునిపల్లి సర్పంచ్ స్థానం ఎస్టీ జనరల్‌కు రిజర్వు అయింది. రెండు పర్యాయాలు ఎస్టీకి రిజర్వేషన్ ఇవ్వడం సరికాదని గ్రామ నాయకులు జేఏసీగా ఏర్పడి ఎన్నికలను బహిష్కరించాలని నిర్ణయించుకున్నారు. అందులో భాగంగా 14వార్డులకు, సర్పంచ్ స్థానానికి ఎవరూ నామినేషన్ వేయకుండా అడ్డుపడ్డారు. ఆ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న, ఎన్నికలు జరగని స్థానాలకు ఎన్నికల కమిషన్ మరోసారి 2019లో ఫిబ్రవరిలో నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ క్రమంలోనూ జేఏసీ మళ్లీ ఎన్నికల బహిష్కరణకు పిలుపునిచ్చింది. అయితే జేఏసీ నిర్ణయాన్ని కాదని గ్రామానికి చెందిన బూర్ల విష్ణు 8వ వార్డుకు నామినేషన్ దాఖలు చేశారు. దీంతో జేఏసీ ఆయనకు ప్రత్యర్థిగా ఓ అభ్యర్థిని నిలబెట్టింది. దీంతో కేవలం 8వ వార్డుకు మాత్రమే 2019 ఫిబ్రవరి 28న ఎన్నికలు జరగ్గా.. అనూహ్యంగా విష్ణు ఘనవిజయం సాధించారు.

సాఫల్యమయ్యేదెన్నడో?

(5వ పేజీ తరువాయి)

ఎంజీఎంలో ఏర్పాటు చేస్తారనేది కలగానే మిగిలిపోయింది. దీంతో వేలాది మంది సంతానలేమి సమస్యతో బాధపడుతూ రూ.లక్షలు ఖర్చు చేస్తూ ప్రైవేట్ ఫెర్టిలిటీ సెంటర్లను ఆశ్రయిస్తున్నారు.

సర్కారు చొరవ చూపితే సాఫల్యమే..

హైదరాబాద్ తరువాత అతిపెద్ద నగరమైన వరంగల్ ఉత్తర తెలంగాణకు పెద్దదిక్కుగా ఉంది. ఇప్పటికే వరంగల్‌లోని ఎంజీఎంలో ప్రతిరోజు వేలాది మందికి వైద్యచికిత్స అందిస్తున్నారు. అయితే ఇటీవల కాలంలో సంతానలేమి సమస్య తీవ్రంగా మారుతోంది. పుట్ట గొడుగుల్లా ఐవీఎఫ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 50కి పైగా సంతాన సాఫల్య కేంద్రాలున్నాయి. పైసా ఖర్చు లేకుండా సంతానం అందించాలనే లక్ష్యంతో హైదరాబాద్‌లోని గాంధీ అస్పత్రి, పేట్లబురుజు అస్పత్రుల్లో ఐవీఎఫ్ సెంటర్ల ఏర్పాటు చేశారు. అదే తరహాలో వరంగల్ ఎంజీఎంలో కూడా ప్రభుత్వం సంతాన సాఫల్య కేంద్రాన్ని ఏర్పాటుకు సన్నాహాలు చేస్తోందనే ఆశతో ఓరుగల్లువాసులున్నారు. ఐవీఎఫ్ సెంటర్‌లో ఆధునాతన పరికరాలు, సౌకర్యవంతమైన వసతులతో ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిధులను కేటాయించింది. గైనకాలజిస్ట్‌తో పాటు ఐవీఎఫ్‌లో విధుల నిర్వహించేందుకు వైద్యులు, సిబ్బంది నియామకం చేయనున్నారు. అలాగే ఎంబ్రియాలజీ ల్యాబ్, ఐవీఎఫ్ ఆపరేషన్ థియేటర్, ఆండ్రాలజీ ల్యాబ్‌లు, ఫలదీకరణ చేసేందుకు ఆధునిక యంత్రాలు, సెమన్ ఎనాలాసిస్ యంత్రాలు, రీఏజెంట్స్ డయాగ్నోస్టిక్ హిస్టరీ లేపరోస్కోపీ, అల్ట్రాసౌండ్, కంట్రోల్ వేరియంట్, హైపవర్ స్టిమిలేషన్(సీఓఏ)ను సమకూర్చేందుకు ప్రభుత్వం రూ.7.83కోట్ల నిధులను వరంగల్ ఎంజీఎంకు కేటాయించింది. ప్రభుత్వం రెండు చోట్ల ఐవీఎఫ్ సెంటర్లను ప్రారంభించిన నేపథ్యంలో వరంగల్ ఎంజీఎంలో కూడా ఈ సేవలు అందుబాటులోకి వస్తే, ఉచిత వైద్య పరీక్షలతో పాటు మందులు, స్కానింగ్, ఇతర వైద్య సేవలన్నీ కూడా సంతానలేమితో బాధపడేవారికి ఉచితంగా అందనున్నాయి. ఈ ఏడాదిలోనే వరంగల్ ఎంజీఎంలో సర్కారు సంతాన సాఫల్య కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుందనే టాక్ వినబడుతుంది. మొత్తానికి ఐదేళ్లుగా ఊరిస్తున్న సంతాన సాఫల్య కేంద్రాన్ని ఎంజీఎంలో ఏర్పాటు చేసి, సంతానలేమి సమస్యతో బాధపడుతున్నవారికి ఉచితంగా సేవలు అందుతాయనే ఆశతో ఓరుగల్లువాసులు ఎదురు చూస్తున్నారు.

ఉద్యోగులు జిల్లా అభివృద్ధికి సహకరించాలి



హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్యకు ఫొటో బహూకరిస్తున్న టీఎన్‌జీవోలు

హనుమకొండ కలెక్టరేట్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): జిల్లా అభివృద్ధికి ఉద్యోగులు సహకరించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. టీఎన్‌జీ ఓస్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ ప్రావీణ్యను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి కలెక్టర్ ఫొటోలను బహూకరించారు. ఈ సందర్భంగా స్కూల్ పిల్లలకు ఉపయోగపడే నోట్ బుక్స్ కలెక్టర్‌కు అందజేశారు. అనంతరం కలెక్టర్ ప్రావీణ్య కేక్ కట్ చేశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో టీఎన్‌జీఓస్ జిల్లా కార్యదర్శి ఆకుల రాజేందర్, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్, ఇతర టీఎన్‌జీఓస్ నాయకులు ఉన్నారు.

పరుగుల కెరటం.. అర్జున కిరీటం

- » ప్రతిష్టాత్మక అవార్డుకు జీవంజి దీప్తి ఎంపిక
- » ఈ ఘనత సాధించిన తొలి పారా అథ్లెట్‌గా గుర్తింపు
- » అవమానాలు, కష్టాలను ఎదురొడ్డి లక్ష్యం వైపు పరుగెత్తిన సివంగి
- » క్రీడావేదికపై రెపరెపలాడిన ఓరుగల్లు కీర్తి పతాక

వరంగల్ స్పోర్ట్స్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : కొన్ని విజయాలు అనందంతో ముడి పడినవి మాత్రమే కాదు. వ్యక్తిగత విజయానికే పరిమితమైనవి కావు. దారిలేని వారికి దారి చూపే వెలుగు రేఖలు. ధైర్యంలేని వారికి అసాధారణ విజయాలు ఇచ్చే ధైర్యాలు. ఆగస్టు 28 నుంచి సెప్టెంబరు 9 వరకు పారిస్‌లో నిర్వహించిన పారా ఒలంపిక్స్‌లో 400మీటర్ల పరుగు పందెంలో ఓరుగల్లుకు చెందిన జీవంజి దీప్తి పాల్గొని తృతీయ స్థానంలో నిలిచి కాంస్య పతకం సాధించి తెలంగాణ రాష్ట్రం నుంచి పారా ఒలింపిక్స్‌లో పతకం సాధించిన తొలి పారా అథ్లెట్‌గా చరిత్ర సృష్టించారు.



ద్రోణాచార్య అవార్డు గ్రహీత, కోచ్ నాగపురి రమేష్‌తో దీప్తి (ఫైల్)

కాంస్య పతకం సాధించిన దీప్తికి రాష్ట్ర ప్రభుత్వం రూ.1కోటి నజరానాతో పాటు గ్రూపు-2 ఉద్యోగం, హనుమకొండ నగరం సమీపంలో 500 గజాల ఇంటి స్థలాన్ని అందించి గౌరవంగా సత్కరించిన ఇషయం విదితమే. అదే విధంగా గురువారం కేంద్ర ప్రభుత్వం భారత్ తరపున కాంస్య పథకం సాధించిన తెలంగాణ యువ పారా అథ్లెట్ జీవంజి దీప్తిని అర్జున అవార్డుకు ఎంపిక చేయడంపై ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అథ్లెట్లు క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ ఆనందంలో మునిగి తేలుతున్నారు.

కీర్తి పతాక



గురువుకు తగిన శిష్యురాలిగా..

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన జీవంజి ధనలక్ష్మీ - యాదగిరి దంపతుల కుమార్తె దీప్తి కల్లెడలో పదో తరగతి చదువుతూనే అథ్లెటిక్స్‌లో రాణించింది. 2016 నుంచి హైదరాబాద్‌లోని సాయి హాస్టల్‌లో ఉంటూ కోచ్ నాగపూరి రమేష్ వద్ద అథ్లెటిక్స్‌లో శిక్షణ పొందుతూ జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని రాణిస్తూ జిల్లా కీర్తిని విశ్వవ్యాప్తం చేసింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారుల ఖాండాగారానికి నిలయమైన ఓరుగల్లుకు చెందిన భారతదేశ అథ్లెటిక్స్ చీఫ్ కోచ్, ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపూరి రమేష్ వద్ద 8 ఏళ్లుగా అథ్లెటిక్స్‌లో శిక్షణ పొందుతోంది.

గురువుకు తగిన శిష్యురాలుగా దీప్తి ప్రతిభ కనబరుస్తూ అర్జున అవార్డుకు ఎంపికై చరిత్ర సృష్టించింది. గురువు రమేష్‌కు ద్రోణాచార్య అవార్డు, శిష్యు రాలు దీప్తికి అర్జున అవార్డుకు ఎంపిక కావడం.. వీరిద్దరు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన వారు కావడం విశేషం.

అవమానాలు ఎన్ని ఎదురైనా..

ఇతర అమ్మాయిల మాదిరిగా కాకుండా కొంత భిన్నంగా ఉండడంతో దీప్తిని చాలామంది హేళన చేసేవారు. అబ్బాయి లక్షణాలే దీప్తిలో అధికంగా ఉన్నాయని సూటిపోటి మాటలతో వేధించారు. అయినా పట్టించుకోకుండా ప్రతీ పోటీలో చిరుత వేగంతో దూసుకువెళుతూ పతకమే లక్ష్యంగా ముందుకు సాగింది. నేడు విశ్వవేదికపై ఉమ్మడి వరంగల్ జిల్లా కీర్తి ప్రతిష్టలను ఇమడింప చేసింది.

కొండా సురేఖ అభినందనలు

జీవంజి దీప్తి అర్జున అవార్డుకు ఎంపిక కావడంతో మంత్రి కొండా సురేఖ దీప్తికి గురువారం ఒక ప్రకటనలో అభినందలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి క్రీడాకారులకు పెద్దపీట వేస్తూ క్రీడాకారులకు ప్రోత్సాహకాలు అందించినట్లు కొండా సురేఖ తెలిపారు.



కల సాకారమైంది..

గురువులు చెప్పిన విధంగా నడుచుకొని పట్టుదలతో సాధన చేసినప్పుడే అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారు. ప్రతీ కోచ్‌కు తన శిష్యులు ఉన్నత శిఖరాలను అధిరోహించినప్పుడే గర్వకారణంగా ఉంటుంది. ఈ రోజు నా శిష్యురాలు దీప్తి ప్రతిష్టాత్మకమైన అర్జున అవార్డుకు ఎంపిక కావడంతో నా కల సాకారమైంది. గతంలో పారిస్ నిర్వహించిన పారా ఒలంపిక్స్‌లో దీప్తి మొక్కవోని దీక్షతో ఎన్నో అవమానాలను ఎదుర్కొంది. నేడు జిల్లా కీర్తి ప్రతిష్టలు విశ్వవ్యాప్తం చేయడం నాకు ఎంతో గర్వంగా ఉంది. పారా ఒలంపిక్స్‌లో కాంస్య పతకం సాధించడంతో ఆమెలో ఎంతో విశ్వాసాన్ని చూశాను. అన్ని అవయవాలు మంచిగా ఉన్న క్రీడాకారులకు శిక్షణ ఇవ్వడం ఎవరికైనా సాధ్యమే. కానీ దీప్తిలాంటి అథ్లెట్‌కు శిక్షణ ఇవ్వడం సవాళ్లతో కూడుకున్న పని. ఎనిమిదేళ్ల కఠోర శ్రమకు నేడు ఫలితం సాధించామనుకుంటున్నా.

నాగపురి రమేష్, ద్రోణాచార్య అవార్డు గ్రహీత, భారతదేశ అథ్లెటిక్స్ చీఫ్ కోచ్, సాయి అకాడమీ కోచ్

పీఎఫ్ కటాఫ్ తేదీ ఎత్తివేత ఎప్పుడు ?

• నష్టపోతున్న బీడీ కార్మికులు • జీవన భృతి రాక ఇబ్బందులు • పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

హనుమకొండ, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి జిల్లాలో బీడీ కార్మికులు పీఎఫ్ కటాఫ్ తేదీ వల్ల జీవన భృతి (పింఛన్) పొందలేక పోతున్నారు. అనేక సంవత్సరాలుగా బీడీల తయారీపైనే ఆధారపడి జీవిస్తున్న కార్మికులు జీవన చరమాంకంలో ఎలాంటి ఆర్థిక భరోసా లేక దుర్భర జీవితం గడుపుతున్నారు. చివరకు ఎలాంటి ఆసరా లేకుండానే కన్నుమూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ అనుసరిస్తున్న వైఖరి వేలాది మంది బీడీ కార్మికుల పాలిట శాపంగా మారుతోంది. 2014 ఫిబ్రవరి 28 వరకు ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్) ఖాతాలో నమోదు అయినవారికి మాత్రమే ప్రస్తుతం జీవన భృతి పింఛన్లు అందుతున్నాయి. కటాఫ్ తేదీ తర్వాత పీఎఫ్ కార్డు వచ్చినా ప్రభుత్వం పింఛన్‌కు పరిగణలోకి తీసుకోవడం లేదు.



ఎత్తివేతపై యూ టర్న్

2022 ఆగస్టులో పీఎఫ్ కటాఫ్ తేదీని ఎత్తివేస్తున్నట్టు ప్రకటించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఆ తర్వాత యూటర్న్ తీసుకున్నది.. ఇక బీడీ పింఛన్లు పెంచేది లేదని చేతులెత్తేసింది. గత ప్రభుత్వం ఈ కటాఫ్ తేదీని ఎత్తివేస్తూ నిర్ణ యం తీసుకున్నది. పీఎఫ్ నెంబరు ఉంటే చాలు అందరికి జీవన భృతి లభిస్తుందని గొప్పగా చెప్పింది. ఈ మేరకు జీవో కూడా జారీ చేసింది. దీనితో బీడీ కార్మికులు పెద్ద ఎత్తున దరఖాస్తులు చేసుకున్నారు. 18-50 ఏళ్ల వయసువారు 1.5 లక్షల లోపు ఆదాయం కలిగి, ఆధార్, ఓటరు గుర్తింపుకార్డు, బ్యాంకు ఖాతా, రేషన్ కార్డు, ఈపీఎఫ్ అర్హత ధృవీకరణ పత్రం, ఆన్‌లైన్ స్టేట్‌మెంట్, పాస్‌పోర్టు సైజు ఫొటోతో ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాల్లో అందజేశారు. కానీ వారికి ఇప్పటి వరకు పింఛన్ మంజూరు కాలేదు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 20వేల మంది వరకు దరఖాస్తులు దాఖలయ్యాయి. ఇవన్నీ ఇప్పుడు జిల్లాల వారీగా కలెక్టర్ల వద్ద ఉన్నాయి. వీటిపై సర్కార్ యూటర్న్ తీసుకోవడంతో కలెక్టర్లు కూడా ఏమీ చేయలేకపోయారు. దీంతో జీవన భృతి కోసం పెట్టుకున్న దరఖాస్తులకు మోక్షం లేకుండా పోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచినా ఎత్తి వేయకపోవడంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో వేలాది మంది బీడీ కార్మికులు జీవన భృతి ఆసరా పింఛన్‌కు అర్హులైనప్పటికీ పొందలేక పోతున్నారు.

ఉమ్మడి వరంగల్‌లో లక్ష మంది కార్మికులు

ఉమ్మడి వరంగల్ జిల్లాలో లక్ష మందికిపైగా బీడీ కార్మికులు ఉన్నారు. వీరిలో ఎక్కువ మంది వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాలో ఉన్నారు. బీడీ పరిశ్రమ సంక్షోభంలో కూరుకు పోవడంతో పదేళ్ల కాలంలో చాలా బీడీ ఫ్యాక్టరీలు మూత పడ్డాయి. ఒకప్పుడు ఉమ్మడి జిల్లా లో 25కిపైగా బీడీ ఫ్యాక్టరీలు ఉండేవి.

కానీ ఇప్పుడు వాటి సంఖ్య పదికి తగ్గిపోయింది. బీడీ ఫ్యాక్టరీల యజమానులు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న తమ బ్రాంచీల్లో కొన్నిటిని మూసివేయడంతో అనేక దశాబ్దాలుగా బీడీల తయారీపై ఆధారపడి జీవిస్తున్న బీడీ కార్మికుల సంఖ్య కూడా క్రమంగా తగ్గుతూ వస్తోంది.

గతంలో ఆందోళనలు

పీఎఫ్ కటాఫ్ తేదీ ఎత్తివేయాలని కోరుతూ పలు వామపక్ష కార్మిక సంఘాల నాయకత్వంలో గతంలో అనేక సార్లు బీడీ కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. పీఎఫ్ జీవన భృతి కోసం దరఖాస్తు చేసుకున్నవారు ఇప్పటికీ సంబంధిత ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిరుగుతున్నారు.

ఇప్పటికైనా పీఎఫ్ కటాఫ్ తేదీని ఎత్తివేసి బీడీలు చుట్టేవారితో పాటుగా ఇతర కార్మికులకు పింఛన్ మంజూరీ చేయాలని, జీవన భృతి కింద నెలకు రూ 2016 అందజేయాలని, బీడీల తయారీకి తగినట్టు తునికాకును సరఫరా చేయాలని, బీడీల తయారీ కూలీ రేటు పెంచాలని, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ద్వారా ఇళ్ల నిర్మాణానికి రాయితీ ఇవ్వాలని, గతంలో మాదిరిగా ప్రభుత్వం సంక్షేమ నిధిని పునరుద్ధరించాలని, తమ పిల్లలకు ఉపకార వేతనాలు మంజూరు చేయాలని ఈఎస్ఐ కార్మిక ఆస్పత్రి ద్వారా వైద్య సేవలందించాలని బీడీ కార్మికులు కోరుతున్నారు.


50 ఏళ్లుగా నాణాలు, కరెన్సీ సేకరణ

అభిరుచి

ప్రత్యేకతను చాటుకుంటున్న సుధాకర్

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): ఒకటా, రెండా.. వందలు రకాల నాణేలు, కరెన్సీ నోట్లు సేకరించారాయన. సుమారు 50ఏళ్లుగా తన అభిరుచిని కొనసాగిస్తూ ప్రత్యేకతను చాటుకుంటున్నారు స్టేషన్ ఘన్‌పూర్‌కు చెందిన యంజాల సుధాకర్. ఈ క్రమంలో రాజుల కాలంలో, స్వాతంత్ర్యం రాక ముందు, వచ్చిన తర్వాత వచ్చిన రకరకాల నాణేలు, నోట్లు ఆయన వద్ద ఉన్నాయి. ఎవరి దగ్గరైన ఏదైనా పాత నాణం, నోటు ఉందని తెలిస్తే వారి వద్దకు వెళ్లి మరీ దానిని సేకరించి భద్రపరుస్తున్నారు.





స్టేషన్‌ఘన్‌పూర్‌లోని మండల ఆఫీసు క్రాస్ రోడ్డులో టెంట్ హౌస్ నిర్వహించే ఆయన వద్ద 1980 వరకు మనం విరివిగా వినియోగించిన పైస, 2 పైసలు, 3 పైసలు, 5 పైసలు, 10 పైసలు, 20 పైసలు, 25 పైసలు, 50 పైసలు, రూపాయి, రూ.5 నాణేలు, రూపాయి, రూ.2, రూ.5, రూ.10, రూ.20, రూ.50, రూ.100 నోట్లు ఉన్నాయి. వీటిలో శ్రీకృష్ణ దేవరాయలు, నిజాం నవాబుల కాలం నాటి నాణేలు కూడా కొన్ని ఉన్నాయి. అప్పడప్పులు ఆయన వీటిని ప్రదర్శనకు పెట్టి మురిసి పోతుంటారు. దీపావళి పండుగ రోజు ధన లక్ష్మీ వ్రతాలు ఆచరించే వారెవరైనా పూజలుర చేసేందుకు అడిగితే కాదనకుండా ఇస్తుంటారు. పూజల అనంతరం మళ్లీ భద్రపరుస్తారు. 1980సమయంలో పాపడాలు అమ్మే వ్యక్తి వద్ద చిల్లర పైసలు ఎక్కువగా ఉండేవని, రకరకాల నాణేలను చూసి తనకు సేకరించాలనే ఆలోచన వచ్చిందని సుధాకర్ చెబుతున్నారు. ఆ రోజుల్లో ఎక్కువగా పోస్టల్ స్టాంపులు, సాలార్ జంగ్ మ్యూజియం చిత్రాలు, అగ్గి పెట్టె మూతలు, మార్బుల్ గోలీలు, పత్రాలు ఎక్కువగా సేకరించే వారని, అలా తాను కూడా ఒక హాబీగా ఎంచుకున్నానన్నారు. పాతతరం నాణేలు, కరెన్సీ నోట్లపై ముద్రించిన సంవత్సరంతోపాటు సంస్కృతీ, సంప్రదాయాలకు సంబంధించిన గుర్తులు ఉంటాయని, మన దేశ భాషలు, జాతీయ చిహ్నాలు, జాతీయ నాయకుల చిత్రాలు, ఆర్‌బీఐ గవర్నర్ పేరు, పంటలు, కళాకారులు, కవులు, నృత్య రీతులు, పాతకాలం నాటి రాజుల బొమ్మలు... ఇలా ఎన్నో అంశాలు తెలుస్తాయన్నారు. ప్రతీ నాణెం, కరెన్సీ నోటు అప్పటి పాలకులు, ప్రభుత్వ విధానాలను తెలియజేసేలా ఉంటాయన్నారు.







సుధాకర్ సేకరించిన నాణాలు, వివిధ దేశాల కరెన్సీ

అత్తింటి వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య

డోర్నకల్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : అత్తింటి వేధింపులు తాళలేక ఓ వివాహిత పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గొల్లచర్లలో గురువారం చోటు చేసుకుంది. సీఐ రాజేష్ తెలిపిన వివరాల ప్రకారం. గొల్లచర్లకు చెందిన ఆలకుంట్ల చంటి అదే గ్రామంలోని తండాకు చెందిన బానోత్ ఉమ (18)ను రెండేళ్ల క్రితం ప్రేమవివాహం చేసుకున్నారు. వారికి ఏడాది క్రితం పాప జన్మించింది. అనంతరం భార్యాభర్తల మధ్య విభేదాలు ప్రారంభమయ్యాయి. దీనికి తోడు అత్తింటివారు ఉమను కట్నం తీసుకురాలేదని వేధింపులకు గురిచేస్తూ ఉండేవారు. దీంతో మనస్తాపానికి గురైన ఆమె ఇటీవల పాపను తీసుకుని తన తల్లిగారింటికి వెళ్లింది. డిసెంబర్ 28న ఉమ భర్త చంటి తన ఇంటి వద్ద పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబసభ్యులు అతడిని ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న ఉమ తన భర్తను చూసేందుకు ఆస్పత్రికి వెళ్లింది. ఉమను చూసిన చంటి తండ్రి భద్రయ్య, తల్లి స్వప్న, ఆడపడుచు కావేరిలు నీ వల్ల మాబాబు పురుగుల మందు తాగాడని దూషించారు. ఆస్పత్రి నుంచి బయటకు వచ్చిన ఉమ పురుగుల మందును కొనుగోలు చేసుకుని, ఖమ్మంలోనే తాగింది. అనంతరం అక్కడ్నుంచి ఆటోలో గొల్లచర్ల శివారు తండాలోని తల్లిగారింటికి వచ్చి, ఈ విషయం వారితో చెప్పడంతో వారు వెంటనే ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి అంబులెన్స్ ద్వారా తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఉమ మృతి చెందింది. ఉమ తల్లి బానోత్ పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు చెప్పారు. కేసును మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు విచారిస్తున్నట్లు సీఐ తెలిపారు.

టెన్త్‌లో ఉత్తీర్ణత శాతం పెంచాలి : డీఈవో

గూడూరు, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : పదో తరగతిలో విద్యార్థుల ఉత్తీర్ణశాతం పెంచేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి అన్నారు. తీగలవేణి, గూడూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో రిటైర్డ్ హెచ్ఎం చీర బిక్షపతి-విజయ దంపతుల ఆర్థిక సహకారంతో పదో తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. తీగలవేణి పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల అల్పాహారం కోసం అదే గ్రామానికి చెందిన వేం వెంకటకృష్ణారెడ్డి రూ.5 వేలను అందించారు. అయోధ్యపురం ఉన్నత పాఠశాలలో స్వర్గీయ కొండెం వెంకటేశ్వర్లు కుమారుడు న్యాయవాది కొండెం శ్రీధర్ పదో తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ స్టడీమెటీరియల్‌ను అందించారు. కార్యక్రమాల్లో ఎంఈవో రవికుమార్, హెచ్ఎంలు ఫరూక్, సదాశివ, గుంటి శ్రీనివాస్, ధర్మా, పురుషోత్తం, సాంబయ్య, సంపత్, నాగరత్న, రాంప్రసాద్, రవి, రఫీ, లక్ష్మి, రాణి, మహేందర్, ప్రభాకర్, సాహీద్ అలీ, రమాదేవి, జగదీశ్వర్, చంద్రమౌళి, శ్రీనివాస్, బిక్షపతి, రమేష్, వెంకటేష్, లక్ష్మపతి, పవన్, నవీన్, కల్యాణి, జ్యోతి, సునీత పాల్గొన్నారు.


తీగలవేణిలో టెన్త్ విద్యార్థులకు ఆల్ఇన్‌వన్ అందిస్తున్న డీఈవో రవీందర్‌రెడ్డి

● కేసముద్రం (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో ఏక్కడా లేని విధంగా జిల్లాలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు 25శాతం సిలబస్‌తో నాలుగు రివిజన్ టెస్టులను నిర్వహిస్తున్నట్లు డీఈవో రవీందర్‌రెడ్డి తెలిపారు. కల్వల జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం బండారు నరేందర్, ఉపాధ్యాయ బృందం సహకారంతో రూ.10వేల విలువైన స్టడీ మెటీరియల్‌ను 42 మంది పదో తరగతి విద్యార్థులకు డీఈవో పంపిణీ చేశారు. మార్కెట్ ఛైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల కోసం స్టడీమెటీరియల్‌ను ఉపాధ్యాయులే అందజేయడం అభినందనీయమని అన్నారు. జిల్లా సైన్స్ అధికారి బి.అప్పారావు,పీఎస్ హెచ్ఎం కళ్లెం వీరారెడ్డి, రావుల మురళి, కూరెల్లి సతీష్, ఆర్.యాకాంబ్రం, బి.సత్యనారాయణ, తండ సదానందం, వి.నాగేంద్రాచారి, బాలషౌరెడ్డి పాల్గొన్నారు.

'జీపీని రెండుగా విభజించడం సరికాదు'

నర్సింహులపేట, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): గోల్‌బోడ్క తండా గ్రామపంచాయతీని రెండుగా విభజించడం సరికాదని మాజీ సర్పంచ్ ధరావత్ సరోజ కిషన్‌నాయక్ అన్నారు. నర్సింహులపేట మండలంలోని గోల్‌బోడ్క తండాను రాజకీయ స్వలాభం కోసం రెండు ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా విభజించే ప్రతిపాదన చేస్తున్నారని తండాకు చెందిన పలువురుతో కలిసి గురువారం ఎంపీడీవో మాధవికి వినతిపత్రం ఇచ్చారు. స్థానిక ప్రజల అభిప్రాయం మేరకు నిర్ణయం తీసుకోకపోవడంతో పాటు ఎలాంటి గ్రామ సభ నిర్వహించకుండానే చేయడం సరికాదని తెలిపారు. ఈ విషయంలో ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పునరాలోచించాలని కోరారు. వెంటనే ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సరోజకిషన్‌నాయక్ డిమాండ్ చేశారు.

రేపు స్వామి వివేకానంద, కొమురంభీం విగ్రహాల ఆవిష్కరణ

మహబూబాబాద్ టౌన్, జనవరి2 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన మహనీయులు స్వామి వివేకానంద, కొమురంభీం విగ్రహాలను ఈనెల 4న ఉదయం 9 గంటలకు ఆవిష్కరించనున్నట్లు మునిసిపల్ ఛైర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి తెలిపారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వార్డు కౌన్సిలర్లు, మునిసిపల్ పరిధిలోని కుల సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాలు, విద్యావంతులు, మేధావులు ఇదే ఆహ్వానంగా భావించి విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనికి ముఖ్యఅతిథులుగా స్థానిక ఎంపీ పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్యే మురళీనాయక్, ఎమ్మెల్సీలు తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, సత్యవతిరాథోడ్ హాజరై విగ్రహాలను ఆవిష్కరిస్తారనిచెప్పారు. మునిసిపల్ వైస్ ఛైర్మన్ మార్నేని వెంకన్న, కమిషనర్ నోముల రవీందర్, డీఈ ఉపేందర్, ఫ్లోర్‌లీడర్లు చిట్యాల జనార్థన్, సూర్నపు సోమయ్య, బి.అజయ్‌సారథిరెడ్డి, కౌన్సిలర్ పోతురాజు రాజు, మెప్మా డీఎంసీ విజయ పాల్గొన్నారు.

చైర్మన్, వైస్‌చైర్మన్‌ను కలిసిన వార్డు ఆఫీసర్లు..

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) గ్రూప్-4 ద్వారా నూతనంగా ఎంపికై మహబూబాబాద్ మునిసిపాలిటీకి కొత్తగా వచ్చిన 15 మంది వార్డు ఆఫీసర్లు మునిసిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్నను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.

'వసతి గృహాల్లో మెనూ అమలయ్యేలా చూడాలి'

నెహ్రూ సెంటర్, జనవరి 2(ఆంధ్రజ్యోతి): గిరిజన వసతి గృహాల్లో మెనూ అమలయ్యేలా చర్యలు చేపట్టాలని గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో గురువారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన డీడీ దేశీరాంనాయక్‌ను ప్రజాసంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో గిరిజన విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, వారికి ప్రభుత్వం అందించే మెనూను తప్పకుండా అందిస్తూ నాణ్యమైన విద్యను అందించాలన్నారు. ఎస్టీవీఎస్ రాష్ట్ర అధ్యక్షుడురామన్ననాయక్, కేవీపీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి దుడ్డెల రాంమ్మూర్తి, భూక్య బద్రి, వీరన్న పాల్గొన్నారు.

ఎస్ఎస్ఏల సమస్యల పరిష్కారానికి కృషి

● టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : విద్యాశాఖ బలోపేతానికి కృషి చేస్తున్న సమగ్రశిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ) ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ నాన్‌గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కృషి చేస్తానని టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎస్ఎస్ఏ ఉద్యోగులు చేస్తున్న సమ్మె గురువారం నాటికి 24వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మె శిబిరాన్ని సందర్శించి, ఉమ్మడి వరంగల్ జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు యాకూబ్‌తో కలిసి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేసే విధంగా టీఎన్జీవో రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకువెళ్తానని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి మాటకు కట్టుబడి ఉంటారని మీ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు. మీ సమస్యలు పరిష్కారమయ్యే వరకు మీ సమ్మెకు పూర్తి మద్దతు ఉంటుందని ఉమ్మడి వరంగల్ జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు యాకూబ్ అన్నారు. ఈ సమ్మెలో ఉద్యోగులు వీరన్న, భాస్కర్‌రావు, సుమలత, మున్నీ, నీలిమా, సరస్వతి, ప్రభావతి, రాజశ్రీ, నవీన్, ఉదయ్, గణేష్, ప్రభాకర్, అనిల్, సైదులు తదితరులు పాల్గొన్నారు.


మానుకోటలో సమ్మెకు సంఘీభావం ప్రకటించి మాట్లాడుతున్న శ్రీనివాస్


టీఎస్-యూటీఎఫ్ 2025 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు

ప్రభుత్వ స్కూళ్ల బలోపేతానికి కృషి చేయాలి

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జనవరి2 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. మహబూబాబాద్‌లో గురువారం టీఎస్-యూటీఎఫ్-2025 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు బడుగు, బహీనవర్గాల పిల్లలుంటారని వారికి నాణ్యమైన విద్యనందించాలని సూచించారు. సంఘం నాయకులు మల్లారెడ్డి, మురళీకృష్ణ, యాకూబ్, స్వప్న, మంజుల, భద్రునాయక్, హుస్సేన్, హరినాయక్, కుమార్, రాజశేఖర్, ప్రవీణ్‌కుమార్, రహమాన్, రమ్య, శ్రీనివాస్, ఇమామ్, సునీత, సోమేశ్వర్, రాంబాబు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

ఇనుగుర్తి, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : ఇనుగుర్తి జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను ఎంఈవో జంగా రూపారాణి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు సూరం భాస్కర్, ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల రమేష్, వీరన్న, షఫీ, దేవేందర్, రాములు, లక్ష్మీనారాయణ, యాకయ్య, సమ్మిరెడ్డి, సారంగపాణి పాల్గొన్నారు.

● నెల్లికుదురు, (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో టీఎస్ పీఆర్‌టీయూ నూతన సంవత్సర క్యాలెండర్ గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రాందాస్, లక్ష్మణ్ సోమయ్య, రామ్మోహన్‌రెడ్డి, జలగం శ్రీనివాస్, జనార్దన్, బిక్కు, జీవన్ కుమార్, ఫణీంద్ర, ఆరగుండ్ల, శ్రీనివాస్, సంజీవయ్య, విజయలక్ష్మీ, భద్రకాళి, పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో..

కేసముద్రం, (ఆంధ్రజ్యోతి) : కేసముద్రం స్టేషన్ జడ్పీ ఉన్నత పాఠశాలలో టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఎంఈవో కాలేరు యాదగిరి ఆవిష్కరించారు. జిల్లా ఉపాధ్యక్షుడు చీకటి వెంకట్రాంనర్సయ్య, మండల అధ్యక్షుడు గుండు సురేందర్, నర్సింహారాజు, హెచ్ఎం బందెల రాజు, కొమ్ము రాజేందర్, ఊట్కూరి ప్రణయ, చందర్, ఎం.సదయ్య పాల్గొన్నారు.


పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఈవో రూపారాణి

టీయూడబ్ల్యూజే హెచ్ 143 మండల కమిటీ ఎన్నిక

కొత్తగూడ, జనవరి2 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్143 (టీయూడబ్ల్యూజే హెచ్ 143) మండల అధ్యక్షుడిగా సాదుల రాజు, ప్రధాన కార్యదర్శిగా ఖైదం శ్రీనివాస్ ఏకగ్రీవంగాఎన్నికయ్యారు. టీయూడబ్ల్యూజే హెచ్ 143 జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య, కోకన్వీనర్ గాడిపెల్లి శేఖర్ సమక్షంలో గురువారం టీయూడబ్ల్యూజే హెచ్ 143 మండల కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా శ్రీరాంవెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా మంచికట్ల రాము, సహాయ కార్యదర్శిగా యాదగిరి కిరణ్, కోశాధికారిగా దేవుళ్లపల్లి రాజేశ్వర్, ప్రచార కార్యదర్శిగా ముదురుకోల వెంకన్న కార్యవర్గ సభ్యులుగా ఎండీ రహమాన్, గుగులోత్ మహేందర్, రాగి ఉపేందర్, ఎండీ గౌస్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సాదుల రాజు, ప్రధాన కార్యదర్శి ఖైదం శ్రీనివాస్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎన్నుకున్నందుకు జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య, కోకన్వీనర్ గాడిపెల్లి శేఖర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.


ఖైదం శ్రీనివాస్ కార్యదర్శి
సాదుల రాజు అధ్యక్షుడు

పద్మశాలీ యువజన సంఘం ఎన్నిక

కేసముద్రం, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : మండల పద్మశాలీ యువజన సంఘం నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ గురువారం ప్రకటించారు. అధ్యక్షుడిగా చలమల్ల కిరణ్, ప్రధాన కార్యదర్శిగాఎల్లె నరేష్, కోశాధికారిగా గడ్డం సంతోష్, ఉపాధ్యక్షులుగా కాముని నరేష్, గోనె సురేష్, దాసరి సురేష్, కార్యదర్శులుగా మిడతనపల్లి సాత్విక్, కొండ్లె శేఖర్‌లను ఎన్నుకున్నట్లు వివరించారు.


కిరణ్, నరేష్, సంతోష్

సావిత్రిబాయి ఫూలే జయంతి రోజును.. మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలి

● సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ నాగవాణి

మహబూబాబాద్ టౌన్, జనవరి2 (ఆంధ్రజ్యోతి) : బడుగు, బలహీన వర్గాల మహిళా అభ్యున్నతికి పాటుపడిన క్రాంతిజ్యోతి, మహనీయురాలు సావిత్రిబాయిఫూలే జయంతి జనవరి 3ను జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యూసీ) జిల్లా ఛైర్‌పర్సన్ నాగవాణి గురువారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. భారతదేశంలో మొట్ట మొదటి సావిత్రిబాయిఫూలే మహిళావిద్యాభ్యున్నతికి చేసిన కృషి, చరిత్రను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భావితరాలకు అందించాలని కోరారు. ఆమె చరిత్రను స్ఫూర్తిగా తీసుకుని ఎంతోమంది మహిళలు సేవ చేయడానికి ముందుకు వచ్చే అవకాశం ఉంటుందన్నారు.

ప్రతీ విద్యార్థికి రూ.20 వేల స్కాలర్‌షిప్ ఇవ్వాలి

జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేతలు

మహబూబాబాద్ టౌన్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్ తరహాలో తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్, డిగ్రీ చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు ఒక్కొక్కరికి సంవత్సరానికి రూ.20 వేలు ఇవ్వాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి.మురళీధరస్వామి, జిల్లా అధ్యక్షుడు బండారు వెంకటరమణ, మా అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డుపల్లి ఉపేంద్రం డిమాండ్ చేశారు. సదరు డిమాండ్‌తో ఈనెల 3న జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే చలో కలెక్టరేట్ కరపత్రాలను మానుకోటలో గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కామ సంజీవరావు, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పొన్నాల యుగేందర్, దర్శనం రామకృష్ణ పాల్గొన్నారు.


కలెక్టరేట్ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేతలు

వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి

● మార్కెట్ చైర్మన్ సుధాకర్

మహబూబాబాద్ అగ్రికల్చర్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తానని మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ అన్నారు. మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో గురువారం యార్డులో జరిగే పలు అభివృద్ధి పనుల కోసం గోదాంలను, యార్డు స్థలాన్ని మార్కెట్ కార్యదర్శి షంషీర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కోసం రూ.5 భోజన వసతి కల్పించేందుకు గోదాం భవనాన్ని పరిశీలించినట్లు చెప్పారు. యార్డులో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి రైతులకు అన్యాయం జరుగకుండా చూస్తానని, అలాగే మార్కెట్ యార్డులో సరుకులు వచ్చేందుకు, వెళ్లేందుకు వేర్వేరుగా ఇన్, అవుట్ గేట్‌లను ఏర్పాటు చేస్తాని చెప్పారు. తూర్పు గేటు ప్రాంతంలో కొత్తగా రోడ్డు సౌకర్యం ఏర్పాటుకు ఎమ్మెల్యేలు జాటోత్ రాంచందర్‌నాయక్, భూక్య మురళీ నాయక్‌ల దృష్టికి తీసుకువెళ్తామన్నారు. యార్డులో చెత్తాచెదారం పేరుకుపోయిందని, మునిసిపాలిటీకి తాముపన్ను చెల్లిస్తున్నప్పటికి శుభ్రంచేసేందుకు ముందుకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మునిసిపల్ అధికారులు కలుగజేసుకుని యార్డును శుభ్రం చేయించాలని మునిసిపల్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. రైతుల కోసం విశ్రాంతి భవనం ఏర్పాటుతో పాటు సైడ్‌కాల్వల నిర్మాణానికి చేయనున్నట్లు చెప్పారు. యార్డులో రైతులు మద్యం సేవించి, సీసాలు వేసి అపరిశుభ్రం చేస్తున్నారని, ఎవరైనా యార్డులో మద్యం సేవిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మార్కెట్ సూపర్‌వైజర్ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.


చెత్తాచెదారాన్ని పరిశీలిస్తున్న చైర్మన్ సుధాకర్, అధికారులు

ప్రాథమిక పాఠశాలకు బెంచీల అందజేత

కేసముద్రం, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : కోరుకొండపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం మహబూబాబాద్‌కు చెందిన నియోల్ సంస్థ యజమానిమాంకాల భాస్కర్ ఆధ్వర్యంలో రూ.75 వేల విలువైన డెస్క్‌బెంచీలు, 50 మంది విద్యార్థులకు షూలను సమకూర్చగా, ఎంఈవో కాలేరు యాదగిరి అందజేశారు. కాంప్లెక్స్ హెచ్ఎంలు వెంకట్రాంనర్సయ్య, బి.రాజు, పాఠశాల చైర్మన్ నవిత, హెచ్ఎం మాదశ్రీ రాజన్న, ఉప్పల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ యాకమల్లు, కొమురయ్య పాల్గొన్నారు.


కోరుకొండపల్లి స్కూల్‌కు స్టీల్ బెంచీలు, షూలను పంపిణీ చేస్తున్న యాదగిరి

కమ్యూనిటీ శానిటేషన్ మరుగుదొడ్డికి శంకుస్థాపన

కురవి, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : కురవి సంతలో కమ్యూనిటీ శానిటేషన్ మరుగుదొడ్డి నిర్మాణానికి ఎంపీడీవో వీరబాబు గురువారం శంకుస్థాపన చేశారు. స్వచ్ఛభారత్ మిషన్ కింద రూ.2.10 లక్షలు, జీపీనుంచి రూ.90 వేల భాగస్వామ్యంతో ఈ నిర్మాణాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఎంపీవో గౌస్, ఈసీ కైలా, ఎస్బీఎం కోఆర్డినేటర్ రవికుమార్, ఏపీవో యాకాంబ్రం, కాంగ్రెస్ నాయకులు అవిరె మోహన్‌రావు, ఎన్.రాజేందర్‌కుమార్, బాదె వీరభద్రం పాల్గొన్నారు.

2 క్వింటాళ్ల నల్లబెల్లం పట్టివేత

నర్సింహులపేట, జనవరి2 (ఆంధ్రజ్యోతి) : హరాన్యాతండాలో నిషేధిత 2 క్వింటాళ్ల బెల్లాన్ని, 10 కేజీల పటికను గురువారం పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు జాటోతు నరేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఎవరైనా అక్రమంగా బెల్లం అమ్మినా, కొన్నా కఠిన చర్యలు తప్పవన్నారు.

జీపీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ కమిటీ ఎన్నిక

నెల్లికుదురు, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ జీపీ ఎంప్లాయీస్ వర్కర్స్ నూతన మండల కమిటీని మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సీఐటీయూ గౌరవ అధ్యక్షుడు మారబోయిన శ్రీను తెలిపారు. అధ్యక్షుడిగా బొల్లం ఎల్లయ్య, ఉపాధ్యక్షుడిగా క్రిష్ణ, కార్యదర్శిగా వెంకన్న, కోశాధికారిగా సుభాన్, రాంకోటిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

స్థానిక ఎన్నికలకు బూత్‌స్థాయిలో పార్టీ బలోపేతం : బీజేపీ

కేసముద్రం, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం బూత్‌స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు పోదిల నర్సింహారెడ్డి సూచించారు. కేసముద్రం విలేజిలో గురువారం నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంటు కోకన్వీనర్ సింగారపు సతీష్, ఒద్దిరాజు రాంచందర్‌రావు, జిల్లా కోశాధికారి వోలం శ్రీనివాస్, మాధవపెద్ది శశివర్ధన్‌రెడ్డి, గాంతి వెంకట్‌రెడ్డి, బోనగిరి ఉపేందర్, లెంకలపల్లి శ్రీనివాస్, జమ్ముల గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.


108లో మగశిశువుకు జన్మనిచ్చిన పద్మ

108 అంబులెన్స్‌లో ప్రసవం

డోర్నకల్, జనవరి2 (ఆంధ్రజ్యోతి) : గన్యాతండాకు చెందిన మహిళ 108 అంబులెన్స్‌లో పండంటి శిశువుకు జన్మనిచ్చింది. 108 ఈఎంటీ షమీమ్, పైలెట్ ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం. గన్యాతండాకు చెందిన మాలోతు పద్మ అనే గర్భిణీకి పురిటినొప్పులు వస్తుండడంతో ఆమె కుటుంబసభ్యులు, బంధువులు 108కు సమాచారం అందించారు. వెంటనే గన్యాతండాకు చేరుకున్న 108 సిబ్బంది ఆమెను డోర్నకల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మగ శిశువుకు జన్మనిచ్చినట్లు చెప్పారు. తల్లి, శిశువు క్షేమంగా ఉన్నట్లు చెప్పారు. వారిని డోర్నకల్ ఆస్పత్రిలో చేర్పించారు.

'పెండింగ్ బిల్లులు చెల్లించాలి'

నెల్లికుదురు, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కవిత తెలిపారు. మండలంలోని జడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో గురువారం టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రాందాస్, ఉపాధ్యాయులు సంఘ శ్రీనివాస్, నవీన్, భిక్షపతి, జయప్రకాష్, స్రవంతి, అనిత, భిక్షపతి, నర్సయ్య, పాల్గొన్నారు.

అనారోగ్యంతో టీచర్ మృతి

గార్ల, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని మసీద్ సెంటర్‌లో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న బానోత్‌లాలు (41) అనారోగ్యంతో మృతి చెందిన ఘటన గురువారం జరిగింది. కుటుబసభ్యలు తెలిపిన వివరాల ప్రకారం. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న లాలు పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆస్పత్రి తరలిస్తుండగా మృతి చెందాడు. మృతుడు భార్య మండలకేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలోఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తుంది. వారికి కుమారుడు ఉన్నారు.

ఒరిస్సా డీఐజీగా పదోన్నతి పొందిన జుగల్‌కిషోర్

గార్ల జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : మండలం పరిధిలోని అంజనాపురానికి చెందిన 2011 ఐపీఎస్ బ్యాచ్ ఎస్పీగా ఒరిస్సా రాష్ట్రంలో విధులు నిర్వహిస్తున్న బానోత్ జుగల్ కిషోర్‌కు డీఐజీ పదోన్నతి లభించింది. గిరిజన సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన ఆయన ఒరిస్సాలో డీఐజీ పదోన్నతి పొంది, విధులు నిర్వహిండంతో గ్రామంలో గిరిజన ప్రజలు సంబరాలు జరుపుకున్నారు. కిషోర్ డీఐజీ పదోన్నతి లభించడం పట్ల మాజీ ఎంపీపీలు మాలోత్ వెంకట్‌లాల్‌నాయక్, తేజవత్ రూపాబాయి, మాజీ సర్పంచ్ బానోత్ రాంజీనాయక్ అభినందనలు తెలిపారు.


జుగల్‌కిషోర్‌ను అభినందిస్తున్న ఒరిస్సా పోలీస్ ఉన్నతాధికారులు

డీడీ దేశిరాంను కలిసిన టీడబ్ల్యూటీయూ నాయకులు

కొత్తగూడ, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : ఐటీడీఏ డీడీగా బాధ్యతలు చేపట్టిన గుగులోత్ దేశిరాం నాయక్‌ను టీడబ్ల్యూటీయూ టీజీ రాష్ట్ర, జిల్లా నాయకులు గురువారం మనుకోటలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం ఇచ్చి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూటీయూ టీజీ రాష్ట్ర అధ్యక్షుడు వజ్జ సురేందర్, జిల్లా అధ్యక్షుడు వాసం వీరాస్వామి, కార్యదర్శి డాక్టర్ బాదావత్ శోభన్‌కుమార్, గౌరవ అధ్యక్షుడు ఐలబోయిన వీరయ్య, ఉపాధాక్షుడు పూనెం పూర్ణచందర్‌రావు, సహయ కార్యదర్శులు ఇర్ప బుచ్చి రాములు, మల్లెల శ్రీను, నాయకులు పాల్గొన్నారు.

ఇనుగుర్తికి పీఏసీఎస్ ఏర్పాటు చేయాలని వినతి

ఇనుగుర్తి, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : మండలానికి నూతన ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాన్ని (పీఏసీఎస్)ను ఏర్పాటు చేయాలని మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కూరెల్లి సతీష్, కేసముద్రం సొసైటీ ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు మహబూబాబాద్‌లో ఎమ్మెల్యే మురళీనాయక్, డీసీవోను గురువారం వారు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. కేసముద్రం సొసైటీ పరిధిలో ఉన్న ఇనుగుర్తి నూతన మండలంగా ఏర్పాటైనందున ఈ ప్రాంతంలో కొత్తగా సొసైటీని ప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు నాయిని సత్యపాల్‌రెడ్డి, బైరు అశోక్, కొట్టం మహేందర్‌రెడ్డి, నూనావత్ శ్రీను, సపావత్ నందా, కాలేరు శివాజీ, బానోత్ వీరన్న, కాముని సురేష్, కీమా పాల్గొన్నారు.